# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 02 జూలై 2025


## రాష్ట్ర జూనియర్ పుట్‌బాల్ విజేత సత్యసాయి

**మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :**



విజేతగా నిలిచిన టీమ్

శ్రీవేద స్కూల్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర పుట్‌బాల్ పోటీలలో రాష్ట్ర జూనియర్ పుట్‌బాల్‌లో మొదటిస్థానాన్ని సత్యసాయి కైవసం చేసుకొంది. ఈ సందర్భంగా మంగళవారం ప్రెసిడెంట్ దిలీప్ మాట్లాడుతూ శ్రీవేద స్కూల్‌లో జరుగుతున్న పుట్‌బాల్ టోర్నమెంటులో మొదటిస్థానం సత్యసాయి, ద్వితీయ స్థానం తిరుపతి, మూడవ స్థానం అనంతపరం కైవసం చేసుకొన్నాయన్నారు. బెస్ట్ ప్లేయర్స్‌ని ఎంపకి చేసి 10రోజులు పాటు క్యాంపు నిర్వహించి ఈనెల మూడవ వారంలో అమృత్‌సర్‌లో జరిగే జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నట్లు ప్రెసిడెంట్ దిలీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మురళీధర్, రామలింగారెడ్డి, లక్ష్మనరెడ్డి, కోటగిరి శ్రీధర్, ప్రదీప్, పోతబోలు సర్పంచ్ ఈశ్వరయ్య, ఉపేంద్రరెడ్డి, కిశోర్, మురళి, సిరాజ్, పవన్, చినబాబు, శ్రీనివాసులు, మహేంద్రనాయక్, కమలేష్, బాలాజి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి పరిశ్రమ ఘోర ప్రమాదంలో

# దంపతులు మృతి

### పెనికలపాడులో తీవ్ర విషాదం

**ముద్దనూరు, జులై 01, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ర్టం సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమవారం జరిగిన ఘోర ప్రమాదంలో పలు కుటుంబాల్లో విషాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో కంపెనీలో పనిచేస్తున్న కడప జిల్లా ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన దంపతులు మృతి చెందడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాధ ఛాయలు అలుముకున్నాయి. ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన గొరిగనూరు నిఖిల్ కుమార్ రెడ్డి (30) సంగారెడ్డి జిల్లలా పతాన్ చెరువు ఏరియాలోని సిగాచి ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో గత 7 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. అదే కంపెనీలో పని చేస్తున్న సమయంలో పరిచయమైన ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట మండలం పుట్రెల గ్రామానికి చెందిన రామాల శ్రీరమ్య (22) అనే ప్రేమించి పెళ్లి చేసుకుని అక్కడే నివాసం వుంటున్నాడు. సోమవారం ఇరువురు ఫార్మా కంపెనీలో విధులు నిర్వహిస్తుండగా, ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి, జరిగిన అగ్నిప్రమాదంలో ఇరువురు మృతి చెందారు. వీరు ఇరువురు 20.4.2025 న హైదరాబాద్‌లోని ఆర్య సమాజంలో వివాహం చేసుకొన్నారు. 21.4.2025 న నిఖిల్ కుమార్ రెడ్డి శ్రీరమ్యను పిలుచుకొని స్వగ్రామం పెనికలపాడుకు వచ్చి తిరిగి హైదరాబాద్ కు వెళ్లారని నిఖిల్ తండ్రి ప్రసాద్ రెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపారు. నిఖిల్ ప్రేమ వివాహం చేసుకోవడంతో ఈ ఆషాడ మాసం తర్వాత పెద్దల సమక్షంలో ఘనంగా వేడుక చేద్దామని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో సోమవారం సిగాచి ఔషధ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో దంపతులిద్దరూ దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఇరు కుటుంబాల వారు శోక సముద్రంలో మునిగి పోయారు. కుటుంబ సభ్యులు నిన్న సాయంత్రమే హుటా హుటిన పాశమైలారంకు బయలు దేరి వెళ్లారు.

# అధునాతన వసతులతో గురుకులం

**కడప, జూలై 1 : ప్రభాతవార్త:**



జిల్లాలో వెనుకబడిన తరగతుల పేద విద్యార్థులకు అధునాతన వసతులతో నాణ్యమైన విద్యనందించే లక్ష్యయంతో.. ఏర్పాటవుతున్న మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల విద్యాలయం త్వరలో నిర్వహణలోకి రానుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. తొండూరు మండలంలోని మల్లెల గ్రామంలో నూతనంగా ఏర్పాటైన మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల విద్యాలయంలో పెండింగ్ పనులు, వసతులు సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల, జూ.కళాశాల వెనుకబడిన తరగతులు, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుందన్నారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న విద్యాలయాన్ని త్వరలో నూతన భవనంలో సదుపాయాలు సిద్ధం చేసి షిఫ్ట్ చేయడం జరుగుతోందన్నారు. రెండు నెలల గడువులోగా గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కొరత లేకుండా.. రోడ్లు, విద్యుత్, నీటి పైప్ లైన్, గ్రీనరీ, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చాలన్నారు. అన్ని విభాగాల భవనాల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని.. ఇంకనూ పెండింగ్‌లో ఉన్న ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను నిర్ణీత గడువులోగా సిద్దం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ మాధవి, డిఈ జగదీశ్వర్ రెడ్డి, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. నిత్యానందరాజులు, కాంట్రాక్టు ఏజెన్సీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో

# నలుగురు నిందితుల అరెస్టు

**పీలేరు జూలై 1 ప్రభాతవార్త:**

మహిళా హత్య కేసులు భర్తతోపాటు ముగ్గురు హిందువులను అరెస్టు చేసినట్లు డిఎస్పి తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి వివాహేతర సంబంధానికి అడ్డు తొలగించుకోవడానికి కట్టకున్న భార్యను కడతేర్చాడు. ఈ హత్యలో నిందితుడి అమ్మమ్మ, తల్లి, చెల్లెలు సహకరించి హత్యోదంతాన్ని సుఖాంతం చేశారు. రాయచోటి డీఎస్పీ కృష్ణమనోహర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... చిత్తూరు జిల్లా తవనంపల్లె మండలం మంగపల్లెకు చెందిన శంకర్ రెడ్డి కుమార్తె ఇందుజ(30)తో పీలేరు మండలం కాకులారంపల్లె పంచాయతీ బందార్లపల్లెకు చెందిన శంకర్ రెడ్డి కుమారుడు విజయ్ శేఖర్ రెడ్డితో ఆరేళ్ల కిందట వివాహం జరిపించారు. వీరి వైవాహిక జీవితం కొంత కాలం పాటు సజావుగా సాగింది. ఈ దంపతులకు రుషిత (4), చార్విక్ (5) ఇద్దరు పిల్లలు కలిగారు. ఈ క్రమంలో విజయ్ శేఖర్ రెడ్డి ఒక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. దీంతో కుటుంబ కలహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో భార్య ఇందుజ అడ్డు తొలగించుకుంటే తమ వివాహేతర బంధం కొనసాగించవచ్చని భావించి పథకం వేశారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఇందిరమ్మకాలనీలో జరుగుతున్న గంగ జాతరకు గ్రామస్థులంతా వెళ్లారు. గ్రామంలో జన సంచారం లేకపోవడంతో విజయ్ శేఖర్ రెడ్డి, ఇతని అమ్మమ్మ అమ్మణ్ణమ్మ, తల్లి శాంతమ్మ, అక్క సునంద. వివాహేత సంబంధం కొనసాగిస్తున్న మహిళ అందరూ కలిసి భార్య ఇందుజను కొట్టి గొంతు నులిమి చంపేశారు అనంతరం సమీపంలో వ్యవసాయ బావిలో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలని యత్నించాడు. ఇతని తల్లి శాంతమ్మ సలహా మేరకు బావిలోంచి మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చి పడకగదిలో పడుకో పెట్టారు నిద్రలోనే మృతి చెందిందని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంతనే మృతురాలు ఇందుజ తల్లిదండ్రులు, బందువులు పీలేరుకు చేరుకున్నారు అల్లుడే తమ బిడ్డను పంచాడని తల్లి జీవన జ్యోతి ఇచ్చిన పిర్యాదు మేరకు పీలేరు ఎస్ఐఐ లోకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను అరెస్టు చేసి రిమాండు పంపామని డీఎస్పీ వివరించారు. ఈ కేసును చేదించిన పీలేరు సీఐ యుగంధర్, ఎస్ఐ, సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



ఇందుజ హత్య కేసులో నిండుతూవును అరెస్టు చూపుతున్న డిఎస్పి పోలీస్ అధికారులు

## ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకే

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

**రాజంపేట, జూలై 1 ప్రభాతవార్త**



విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిందని, ఏడాది పాలనలో ఎన్నో విజయాలు సాధించడం జరిగిందనీ, ప్రజా పరిపాలన అంటే కూటమి ప్రభుత్వానిదే అని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన పరిపాలన అందించాలన్న ఉన్నత లక్ష్యయంతోనే నేటి నుంచి ఖిసుపరిపాలనలో తొలి అడుగుఖి కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభిస్తున్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం తో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందించే మంచి అవకాశం ఉందని, ఏడాది పాలనలో ఎన్నో విజయాలు సాధించామన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడాది లో పాలన అంటే చూపించి, భవిష్యత్తు లో మరింత మెరుగైన పాలన కోసం ప్రజల దగ్గర కే వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం కోసం తొలి అడుగు పూర్తి చేసి ప్రజలలోకి వెళ్తున్నామన్నారు. ఏడాది లో పింఛన్ ను ఎలా పెంచి అందిస్తున్నామో ప్రజలు చూస్తున్నారన్నారు. అలాగే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, దీపం, ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం, రైతు సంక్షేమం, డీఎస్సీ, పోలీసు నియామకాలు, పారిశ్రామిక అభివృద్ధి తో పాటు పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు, రాష్ట్రానికి వచ్చిన అనేక కంపెనీ లు ఇలా ఒకటి ఏమిటి అన్ని వర్గాలు మంచి ప్రభుత్వం, మన ప్రభుత్వం అనేలా పరిపాలన సాగిందన్నారు. గత ఎన్నికల్లో టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయిన సుగవాసి బాలసుబ్రమణ్యం టిడిపిని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుందని ధ్వజమెత్తారు. అవినీతి వ్యక్తుల మధ్యలో కూర్చొని వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం అన్నారు. అవినీతి తో నిండి పోయి, అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లు గా మారిన వారి మధ్యలో కూర్చొని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన పార్టీ పై సుగవాసి బాల సుబ్రమణ్యంకు సిగ్గుగా లేదా అన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర మొత్తం కూటమి గాలివీచినా రాజంపేటలో బాలసుబ్రమణ్యం ఎందుకు ఓడిపోయారో, ఎవరు ఏమిటో ప్రజలకు తెలుసు అని, అందుకే ప్రజలు ఓడించిన విషయం ఆయనకు అర్థం కాలేదేమో అన్నారు. రాజంపేట ప్రాంతం ఎంతో పుణ్య భూమి అని, అలాంటి పుణ్య భూమి లో నివసిస్తున్న ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యం కూటమి పార్టీకి ఉందని ఆయన తెలియజేశారు. అసలు టిడిపి నీ విమర్శించే నైతిక విలువలు బాలసుబ్రమణ్యం కు లేవని, వైసీపీ నాయకులతో కుమ్మక్కు అయిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసని గుర్తు చేశారు. అందుకే ఆయన వైసీపీకి వెళ్లినా ఏ ఒక్క టిడిపి కార్యకర్త వెంట వెళ్లలేదంటే, ఆయన గుట్టు నాయకులకు కార్యకర్తలకు అందరికి తెలుసని జగన్ రాజు అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సుధాకర్, రాజంపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, సిద్ధవటం టిడిపి యువ నాయకులు రాజా నాయుడు, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, మైనార్టీ నాయకులు పీరు సాహెబ్ పాల్గొన్నారు.

## మురుగదొడ్ల స్థలం నిర్మాణంపై

# ఆర్అండ్బి, రెవెన్యూ అధికారుల మధ్య వివాదం



**ప్రొద్దుటూరు జులై 1 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణం కోర్టు అవరణంలో రహదారుల భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ స్థలం పై వివాదం నెలకొంది. ఈ నిర్మాణ స్థలం ప్రజలు రెవెన్యూ శాఖదని తహసిల్దారు గంగయ్య పనిని అడ్డుకున్నారు. ఈస్థలంలో ఉన్న వర్షమాపకసూచిక ఉన్న దానిని తొలగించి నిర్మించడంపై తహసిల్దారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్డీవో సాయిశ్రీ సాయంత్రం సంఘటనా స్థలానికి చేరుకొని ఆర్ అండ్ బి డిఈ సురేష్ ద్వారా సమాచారాన్ని తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్మాణ స్థలాన్ని అవరణంలో ఇతర ప్రాంతంలో నిర్మించాలని ఆర్డీవో ఆర్అండ్ బి ఇంజనీర్లకు సూచించారు. అనంతరం అదనపు జిల్లా న్యాయమూర్తితో ఆర్డీవో, మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు స్థల వివాదం ఓకొలిక్కికి రాలేదు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## విశ్వం ఇంజనీరింగ్ కాలేజీలో అవుట్ కం బేస్డ్

# ఎడ్యుకేషన్ శిక్షణ కార్యక్రమం

**కురబలకోట జులై 1 ప్రభాతవార్త**

కురబలకోట మండలం అంగల్లుకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు రెండు రోజులు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై విశ్వం ఐక్యూఏసి టీం ఆర్గనైజ్ చేస్తున్నది. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా ఇంపోడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అజయ్ భగవత్ పాల్గొని, విశ్వం ఇంజనీరింగ్ అధ్యాపకులకు మొదటిరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా విద్యా లక్ష్యాల ప్రణాళిక, కోర్స్ అవుట్కముల రూపకల్పన మరియు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని మాన్యంగా అంచనా వేసే విధానాలపై లోతుగా అవగాహన కలిగించారు. అదేవిధంగా ప్రస్తుత విద్యా విధానంలో విద్యా బోధన పద్ధతులు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి దీటుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివిధ స్థాయిలలో ఉన్న మెలకువలు వాటి వివరణలు అధ్యాపకులకు తెలియజేశారు. ఈ శిక్షణ ఫ్యాకల్టీకి నూతన విద్యా విధానాలపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు డీన్ ఐ క్యు ఏసి డాక్టర్ బి సురేష్ బాబు మాట్లాడుతూ ఈ విద్యా విధానం ద్వారా విద్యార్థులు కేవలం పుస్తక పఠనం కాకుండా జీవన నైపుణ్యాలు ఉపాధి నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యతగల వ్యక్తులుగా ఎదుగలరని తెలిపారు. ఈ ఓబిఇ విధానం ద్వారా విద్యార్థుల ఉన్నత విద్యా ప్రమాణాలు మెరుగు పరచగలమని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి అధ్యాపకులకు తెలియజేశారు. ఈ ఓబిఈ విద్యా విధానం పరీక్షల ద్వారానే కాకుండా ప్రాజెక్టులు ప్రజెంటేషన్లు పీర్ అసెస్మెంట్ లు వంటివి ఉపయోగించి విద్యార్థుల ప్రతిభను విశ్లేషిస్తుంది అని విశ్వం ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ ఎం ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమం నందు పాల్గొని ప్రస్తుత తరుణంలో ఉన్న ఏఐ టెక్నాలజీకి సమాంతరంగా విద్యా పద్ధతులను మెరుగుపరుచుకోవాలని అధ్యాపకులకు తెలియజేశారు.

## ఉదయం నుంచి క్యాంపు కార్యాలయం నందు ప్రజలకు అందుబాటులో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జులై 1 ప్రభాతవార్త**

రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు మరియు ప్రజలు ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను చూపాలని అధికారులకు సూచించారు





# దేవాలయంలో అన్నదానం

**పోరుమామిళ్ల రూరల్, జూలై 1 ప్రభాతవార్త:**

బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రామేశ్వరం గ్రామంలో గల శ్రీ భూతప్ప స్వామి దేవాలయము నందు మంగళవారం సుంకేసుల పల్లి వైసిపి సీనియర్ నాయకులు బత్తల భూతప్ప ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి, రంగసముద్రం స ర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, పోరుమామిళ్ల మండల జడ్పిటిసి సభ్యులు ముత్యాల ప్రసాద్ లను ఆహ్వానించారు. ఈ సందర్భముగా జరిగిన పూజా కార్యక్రమాలలో వీరితోపాటు పోరుమామిళ్ల మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ అన్వర్ భాష (అల్లా), రంగసముద్రం మాజీ సర్పంచ్ ఆది బోయిన కొండయ్య , వైసిపి సీనియర్ నాయకులు సయ్యద్ హబీబ్ భాషా, కొడి వెండ్ల మహమ్మద్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

ఎర్రగుంట్ల జులై 1 ప్రభాతవార్త



కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం రానిణివనంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకుడు మాడిశెట్టి శివ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల బైకు ప్రమాదంలో మాడిశెట్టి శివ స్వల్ప గాయాలు అయినవి. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె డాక్టర్ సుదీర్‌రెడ్డి, శివ ఇంటికి వెళ్లి పరామర్శించే ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## అర్జిలను సత్వరమే పరిష్కరించాలి.




లక్కిరెడ్డిపల్లి, జులై 1 ప్రభాతవార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇటివలే నిర్వహించిన ప్రజాద్బార్‌లో వచ్చిన భూ సమస్యల అర్జిలను సత్వరమే పరిష్కరించాలని మండల టిడిపి ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ క్రాంతి కుమార్‌తో ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమాలకు గురైన భూముల పై ద్రుష్టి పెట్టాలని సూచించారు భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రజల సమస్యలు పరిష్కారం చూపి ప్రజలల్లో నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ బియ్యం 60 ఏళ్ల పైబడిన వృద్దులకు ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకె సరఫరా చేయాలని రేషన్ డీలర్‌లకు ఆదేశాలు జారీ చేయాలని తహసిల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, బిజెపి మండల నాయకులు వెంకటరామరాజు, సయ్యద్ మసూద్, ముక్త రహమద్, కావలి ఆంజనేయులు, నాగాంజనేయులు రెడ్డి, బోనాల ధన గన్మెన్‌రాజు, రవిశంకర్, బుద్ద వెంకటరమణ, హేమంత్, శంకర్, వెంకటరమణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ ద్వారా పిఎంజేజెబివై ఇన్సూరెన్స్ పంపిణీ

పెనగలూరు జూలై 1 ప్రభాతవార్త



తన బ్యాంకు ఖాతా నంబరుకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం ద్వారా ఇన్సూరెన్స్ చేయించుకున్న లబ్ధిదారు ఇనుగోలు ధనమ్మ కుటుంబ సభ్యులకు మంగళవారం బెస్త పల్లి లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబిలి శాఖ బ్రాంచ్ మేనేజర్ సురేష్ ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయలు పీఎం జేజె బీవై చెక్కును పంపిణీ చేసినట్లు పెనగలూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు నంబూరు లక్ష్మయ్య,హరిబాబులు తెలిపారు. ధనమ్మ తన ఖాతా నెంబర్ లో ఏడాదికి 436రూపాయలు చొప్పున పి ఎం జెజె బి వై ఇన్సూరెన్స్ కడుతూ వచ్చింది. ఇటీవల ఆమె మరణించడంతో ఆ బిడ్డలు మైనర్లు కావడంతో ఆమె తండ్రి సుబ్బరాయుడుకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వసుంధర దేవి పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపికి సుదర్శన్ రెడ్డి నివాళి

రామసముద్రం జులై 1 ప్రభాతవార్త



దివంగత మాజీ ఎంపిపి సి. నారాయణ రెడ్డి 4 వర్ధంతి కార్యక్రమం తన స్వగ్రామంలోని తిరుమలరెడ్డిపల్లెలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సి. నారాయణరెడ్డి కుమారుడు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నారాయణ రెడ్డి భార్య శకుంతలమ్మ, కుమారుడు సుదర్శన్ రెడ్డి కోడలు అపర్ణమ్మ,కుమార్తె సుభాషిణి, అల్లుడు రవికుమార్‌రెడ్డి, మనుములు రోహిత్,హృతిక్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి,వెంకటరత్నమ్మ, స్వాతి, మోహన్ రెడ్డి, శివారెడ్డి సమాధి వద్ద పూజలు చేశారు.

## తులసిరెడ్డిని సన్మానించిన పిఎండి నజీర్



ప్రొద్దుటూరు జులై 1 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, 20 సూత్రాల అమలు కమిటీ మాజీ ఛైర్మన్ నర్రెడ్డి తులసి రెడ్డి ని మంగళవారం ఆయన స్వస్థలం వేంపల్లి లో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ ఆధ్వర్యంలో సన్మానించారు. స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1975 జులై 1న 20 సూత్రాల పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో 2010 నుండి 2013 వరకు తులసి రెడ్డి ఛైర్మన్గా విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలీ, సుజీర్, పజిల్, ధ్రువకుమార్ పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లతో వృద్దుల కళ్ళల్లో ఆనందం

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ భద్రత పెన్షన్లతో వృద్దులు, వికలాంగుల్లో ఆనంద ఉత్స వాలు నిలుపు కుంటున్నాయని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. మంగళవారం అర్బన్, రూరల్ మండలాల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని కమ్మవీధి, శేషమహల్ థియోటర్, మోతీనగర్, ఈస్ట్‌పేట, బసినికొండ వద్ద ఎమ్మెల్యే స్వయంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా వృద్దాప్య, వికలాంగుల పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలలో మూడు ఉచిత సిలిండర్లు, రైతుల భూముల చట్టాలపై ఆంక్షలు తొలగించడం, పెంచిన పెన్షన్లను ఒకటో తేదిలోపే అందించడం వంటి కార్యక్రమాలు అందించి మాట నిలుపుకొన్న నాయకుడుగా చంద్రబాబునాయుడు ప్రసంశలు అందుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నీలకంత, మోడెం సిద్దప్ప, పురుషోత్తం, కత్తి లక్ష్మన్న, బాలప్పగారి వెంకటరమణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవ కేంద్రాలలో అందిస్తాం






యర్రగుంట్ల జులై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేయడానికి మునుపు భూసార పరీక్షలు చేయించుకోవాలని తద్వారా భూమిలను పోషక స్థాయిలు తెలుస్తాయని దీనిని అనుసరించి ఎరువులు వేసుకోవడం వల్ల ఖర్చు తగ్గుతుందని దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. అలాగే వేరుశెనగ పంటలో విత్తనం వేయడానికి 24 గంటల ముందు విత్తనాన్ని ఇమిడాక్లోప్రిడ్ అనే పురుగు మందును ఒక కేజీ విత్తనానికి రెండు యమ్.ఎల్ పట్టించి విత్తనం వేసుకోవడం వల్ల దరిదాపు నెల వరకు రసం పీల్చు పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మాధురి మాట్లాడుతూ మినుము పంటలో రసం పీల్చు పురుగుల ఉధృతిని తగ్గించుకోవడానికి ఒక ఎకరమునకు10 చొప్పున పసుపు మరియు నీలం రంగులో ఉన్న జిగట అట్టలను అమర్చుకోవాలని తెలిపారు. అలాగే మినిమ పూత దశలో 20.0.35(మల్టీకే) ఎరువులు పిచికారి చేయడం వల్ల గింజ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. వేరుశనగ పంటలో టిసిజిఎస్1694 (వశిష్ట) ను సాగు చేయడం వల్ల భూమి వలన సంక్రమించు వ్యాధులను అరికడుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి టి. సుజనా కుమారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితాలను ఆయా గ్రామ రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. మరియు రైతులకు అవసరమైన ఎరువులను రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడుతూ వేరుశనగ, మినుములు పంటలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. పశువైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రస్తుతం మినీ గోకులాల ఏర్పాటు చేసుకోవడానికి మరియు గడ్డి పెంచుకోవడానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పశువులకు వచ్చే వ్యాధులను వాటి నివారణకు వేసుకోవాల్సిన టీకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు శివయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్లస్‌టు పాఠశాలల్లోని ఖాళీలను భర్తీ చేయాలి

రాయచోటి జూలై 01 ప్రభాతవార్త



ప్లస్ టు పాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంతో పాటు గతంలో అక్కడ పనిచేసిన ఉపాధ్యాయులకే ఖాళీల భర్తీ ప్రాధాన్యత ఇవ్వాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు కోరారు. మంగళవారం అయన విజయవాడలోని విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాల్లో సబ్జెక్టులకు పదోన్నతులు కోసం 1.5 నిష్పత్తిలో సీనియారిటీ లిస్టులు ప్రకటించినప్పటికీ పదోన్నతి కోసం చాలామంది అభ్యర్థులు సుముఖంగా లేని కారణంగా ఖాళీలు భర్తి కాలేదన్నారు. మొదటి లిస్టు కాకుండా రెండవ లిస్టులో ఉన్న ఉపాధ్యాయులను కౌన్సెలింగ్‌కు పిలిచి పదోన్నతులను భర్తీ చేయాలని కోరారు. ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవర్‌తో సంబంధం లేకుండా రిలీవ్ చేయాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులందరికీ పొజిషన్ ఐడి క్రియేట్ చేసి కనీసం జూలై 6 వ తేదీలోగా సప్లమెంటరీ బిల్లు పెట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.వర్క్ అడ్జస్టెంట్ జరుగుతున్న దృష్ట్యా ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఐదుగురు ఉపాధ్యాయులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో వెబ్ ఆప్షన్ ఇచ్చినప్పటికీ బదిలీల్లో సదరు ఖాళీలు అలాట్ కాలేదన్నారు.బదిలీలు పూర్తయ్యే నాటికి కడప జిల్లాలో 700 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ఖాళీలు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. అయితే డీఎస్సీ ద్వారా కేవలం కడప జిల్లాలో 217 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్న కారణంగా సుమారు 500 ఖాళీలు ఒక జిల్లాలోనే ఏర్పడే పరిస్థితి నెలకొనడంతో ప్రాథమిక విద్య కుంటుపడే పరిస్థితి ఉన్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ఖాళీలను సమీకరించి ఉపాధ్యాయ నియామక పరీక్ష ద్వారా వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు.ప్రస్తుతం జరిగిన బదిలీల్లో ప్లస్2 కు బోధిస్తున్న ఉపాధ్యాయులు బదిలీ అయిన దృష్ట్యా ప్రస్తుతం భర్తీ చేస్తున్న ప్లస్2 ఖాళీల్లో గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సబ్ పోస్ట్ మాస్టర్‌గా కొమ్మూరు సుబ్బరాయుడు

పెనగలూరు జూలై 1 ప్రభాతవార్త



మండల తపాలా శాఖాధికారిగా కొమ్మూరు సుబ్బారాయుడు విధుల్లోకి చేరారు. టంగుటూరు సబ్ ఆఫీస్ నుండి పెనగలూరుకి బదిలీ అయ్యారు. ఇక్కడ పోస్ట్ మాస్టర్ గా పని చేసిన రామ్ మోహన్ నాయక్ నందలూరుకి బదిలీ అయ్యారు. విధుల్లోకి చేరిన సందర్బంగా పోస్ట్ మాస్టర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన సొంత మండలానికి సేవ చేసుకునే భాగ్యం కలిగిందని మండల ప్రజలందరూ తనకి సహకరించి ప్రతీ కుటుంబంలో పోస్ట్ ఆఫీస్ అందిస్తున్న పథకాలని వినియోగించుకుని ఆర్థికంగా కొంత డబ్బు పొదుపు చేసుకునే అలవాటుతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థలో మీరు కూడా భాగం అవ్వాలని ఆయన కోరారు.

## 28వ రోజు కొనసాగిన కార్మికుల సమ్మె

### పొర్లు దండాలతో కార్మికులు నిరసనలు

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మంగళవారం 28వ రోజు సమ్మెను యదావిధిగా కొనసాగించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఉన్న శివుని ముందు పొర్లుదండాలు పెట్టి వినూత్న నిరసనలు చేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కార్మిక జేఏసి నాయకులు ఎంఎస్.కన్నయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పూర్తిస్థాయిలో విధులు బహిష్కరించి సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటిల్లోనూ శాంతియుత సమ్మె నిరసన చేస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరి స్తొందన్నారు. గత 28రోజులుగా జీతాలు పెంచాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకొంటున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేస్తున్నదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కూడా రాకుండా అన్యాయం చేస్తొందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసి నాయకులు ఎస్‌కె.రెడ్డప్ప,నాగరాజు, గోపాల్‌క్రిష్ణ, సజాద్‌కుమార్, బాలక్రిష్ణ, కుమార్, మహేష్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెలుతా :- ఎమ్మెల్యే

కార్మికులు సమ్మె చేస్తున్న శిబిరం వద్దకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మంగళవారం వెళ్ళి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపడుతున్న సమ్మెతో పలు వీధుల్లో కరెంటు, నీటి సౌకర్యాన్ని ఆపివేయడంతో సమస్యగా మారిందని మీ సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. వెంటనే ఆపివేసిన వీధులకు నీటి, కరెంటు సౌకర్యాలను కల్పించాలని యూనియన్ నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.



పొర్లుదండాలు పెట్టి నిరసన చేస్తున్న కార్మికులు

## పీలేరు మండల నూతన సర్వేయర్‌గా రెడ్డి శేఖర

పీలేరు జూలై 1 ప్రభాతవార్త :



పీలేరు మండల నూతన సర్వేయర్‌గా రెడ్డిశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. మదనపల్లిలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా పీలేరుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానిక తహశీల్దారు శివ కమార్ ను కలిసి జాయినింగ్ రిపోర్టును సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, జిల్లా, మండల రెవెన్యూ అధికారుల సూచనల మేరకు తన విధులను నిర్వర్తిస్తానన్నారు.

## ఆకస్మికంగా మృతి చెందిన చవ్వాకుల వెంకటయ్య

ఓబులవారిపల్లి జులై 1 ప్రభాతవార్త

మండలం వైకోట గ్రామానికి చెందిన చవాకుల వెంకటయ్య అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందిన మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సందర్భంగా మాట్లాడుతూ మంచికి మానవత్వానికి మారుపేరుగా ఉన్నారని పార్టీలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి దోహదపడ్డారన్నారు అండగా ఉంటాం అదేవిధంగా భరోసా ఇచ్చారు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని అదే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడపాల బాలాజీ టిడిపి యువ నాయకులు అడపాల ప్రేమ ఓటమి నాయకులు యాదవ్ శివ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాల పర్యటనలతో కాంగ్రెస్ బలోపేతం

### రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కె.బాషా

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె.బాషా అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అధ్యక్షురాలు అన్ని జిల్లాల్లో పర్యటించి నేతల మధ్య సమన్వయం పెరగడంతో పాటు పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారన్నా తెలిపారు. ఇదే స్పూర్తితో పార్టీ బలోపేతం చేయడంపై ప్రత్యేక శ్రద్ద పెడుతామన్నారు. రానున్న ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేస్తూ పార్టీ నాయకులు,కార్యకర్తలను కలుపుకొని పార్టీకోసం శ్రమిస్తామన్నారు. కాంగ్రెస్‌కు పూర్వవైభవం కోసం 2482 కిలోమీటర్లు పర్యటించి అందరిని చైతన్యపరచడం అభినందనీయమన్నారు. స్వర్గీయ డాక్టర్ వైఎస్ఆర్ ఆశయాలను స్పూర్తిగా తీసుకొని వైద్యసేవలో పేదలకు తమవంతు సహాయ సహకారాలను సాగిస్తామని తెలిపారు.

## రోటరీక్లబ్‌కు అవార్డులు




అవార్డులు ప్రదానం చేసిన దృశ్యం

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

మదనపల్లె రోటరీ క్లబ్‌కు 2024-25 సంవత్సరానికి గానూ అవార్డులు వచ్చినట్లు క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ సూర్యప్రకాష్ తెలిపారు. మంగళశారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ పోలియో నిర్మూళన, యూత్ సర్వీస్, పబ్లిక్ ఇమేజ్, ఎడ్యుకేషన్ అండ్ లిటరిసి, క్లబస్ సర్వీస్, స్టార్ రేటింగ్‌తో అవార్డులు వచ్చాయని తెలిపారు. ఇంకా రోటరీక్లబ్‌కు రాబోయే కాలానికి రెట్టించిన ఉత్సాహంతో సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టి పట్టణ ప్రజల సహకారంతో మరిన్ని అవార్డులు వచ్చేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సిఎం నిస్సార్‌అహ్మద్, సభ్యులు చైతన్య, పిఎస్.వృద్విరాజ్, డాక్టర్ బివి.రమణ, దేవతా సతీస్, టౌన్‌బ్యాంక్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## నేడు మంగపట్నం టోల్ ప్లాజా ప్రారంభం

ముద్దనూరు, జూలై 01, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కడప తాడిపత్రి జాతీయ రహదారిలో నిర్మించిన మంగపట్నం టోల్ ప్లాజాను భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభిస్తున్నట్లు సంస్థ అధికారులు ప్రకటనలలో పేర్కొన్నారు. టోల్ ప్లాజా ఏర్పాటు చేయడంతో ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు టోల్ ప్లాజా రుసుము చెల్లించవలసి వస్తుంది.




## అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

ప్రొద్దుటూరు జూలై 1 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు తగిన నిధులను మంజూరు చేయాలని టిడిపి మాజీ ఇన్చార్జ్ డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గత ఐదేళ్ల కాలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు అలాగే నిధుల కొరతతో ఆగిపోయిన ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్ భవన నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయడం ద్వారా త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు మరియు ఇబ్బంది కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రాధాన్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఖాళీ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పారిశుధ్య పరిష్కారానికి మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు జూలై 1 ప్రభాతవార్త

పట్టణంలోని హోలీ స్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వర్మ జనరల్ మెడిసిన్ డాక్టర్ నాగశేఖర్ రెడ్డి ఎముకలు మరియు జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ హరీష్ బాబులు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు ప్రతి వైద్యుడు వారి యొక్క వృత్తిపరంగా ప్రజలకు కొంతవరకు సేవ చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మంది రోగులకు ఈసీజీ టు డిపో షుగర్ పరీక్షలు ఉచితంగా చేశారు సర్జరీ అవసరమైన వాళ్లకు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నట్లు హోలీ స్టిక్ హాస్పిటల్స్ జనరల్ మేనేజర్ నరసింహారావు తెలిపారు.

## కక్షపూరితంగా వ్యవహరించడం తగదు

### కడప ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి



బద్వేల్ అర్బన్, జూలై 1, ప్రభాతవార్త

కుటుంబ ప్రభుత్వం వైసిపి నాయకుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం తగదనీ కడప ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి విమర్శించారు. మంగళవారం బద్వేలు మండలం బయనపల్లెలో ఇటీవల కూల్చివేసిన వైఎస్సార్సీపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని పరిశీలించిన అయన ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి లతో కలిసి పరిశీలించారు. కుటుంబ ప్రభుత్వం వైసీపీ నాయకుల పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఎనిమిదేళ్లుగా అక్కడే నివాసం ఉంటుంటే ఇప్పుడు చెరువు భూమి అంటూ కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. శ్రీకాంత్ రెడ్డి వైఎస్సార్సీపీ వ్యక్తి కావడంతోనే ఇలాంటి కక్షపూరిత చర్యలకు దిగారన్నారు. బడి, గుడి వద్దే మద్యం షాపులున్నాయని చెప్తే పట్టించుకోరు కానీ..రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రం అమలు పరుస్తూ వైసిపి నాయకులను ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. 8 సంవత్సరాల క్రితం టిడిపి ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి ఇంటి పక్కనే సిసి రోడ్డు కూడా వేయడం జరిగింది అప్పుడు చెరువుతట్టు అని తెలియదా, ఈ ప్రభుత్వానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కూటమి రెడ్ బుక్ రాజ్యాంగం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోందన్నారు..రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన విధంగా బుద్ధి చెప్తారన్నారు. మీరు వెంట పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే

రైల్వేకోడూరు రూరల్ జూలై 1, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు వైసిపి నాయకులుచే ప్రముఖ వైద్యులు బ్రహ్మకుమారి, మరో ఇద్దరు వైద్యులను వైసీపీ నాయకులుచే ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన రమేష్, నాగేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలను చక్కటి వైద్యంతో ఆదుకుంటున్న వైద్యులను సన్మానించడం ఎంతో ఆనందకరమైన విషయమన్నారు. నిత్యం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందజేసి దేవత మూర్తులుగా గుర్తింపబడుతున్నారని వారు డాక్టర్స్ డే ను పురస్కరించుకొని ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రత్నయ్య తన్నీరు ఆంజనేయులు ఎంపీటీసీ భూంపల్లి నాగరాజా పగడాలపల్లి వైసిపి ఇన్చార్జి వాస బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి మినీ గురుకులం పాఠశాలల పరిశీలించిన ఐటీడీఏ పీవో

రైల్వేకోడూరు రూరల్ జూలై 1, ప్రభాతవార్త

మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్టి మినీ గురుకులం పాఠశాలను మంగళవారం నెల్లూరు అధికారి ఐటి టిఏ ప్రోగ్రాం అధికారి మల్లికార్జున్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బోధన సిబ్బందితోను విద్యార్థులతోనూ ఆయన ముచ్చటించారు. ఆహార పరిస్థితులు పరిసరాల పరిశుభ్రత పట్ల ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకుని పరిశీలించారు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. పూర్తిగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు అవసరమైన వసతులను చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డి టి డబ్ల్యూ తేజస్విని, రైల్వే కోడూరు జడ్పిటిసి పాలింకోట రత్నమ్మ, వెలుగు యానాది యాంకర్ రామచంద్ర, సిసి మురళితో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అధునాతన పద్ధతులతో వ్యవసాయం



రామాపురం జూలై 01 ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులతో 365 రోజులు 25 రకాల వంటల సాగుతో భూమిని పచ్చగా కప్పేసేల రైతులు పంటల సాగు చేయించేలా సూచనలు సలహాలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి జి శివ నారాయణ పేర్కొన్నారు. మండలంలోని నీలకంఠరావుపేటలో మండల వ్యవసాయ అధికారిణి నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సమావేశంలోఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న వేరుశనగ, కంది, పంటలు యందు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు 365 రోజులు25 రకాల పంటలు సాగు చేసి పచ్చదనంతో భూమిని కప్పి ఉండేలా పంటలు సాగు చేసే విధంగా సూచనలు సలహాలు ఇస్తూ ఉండాలన్నారు. గ్రామాలలో భూమి లేని రైతులు కౌలుకు భూములు తీసుకొని సాగు చేసే కౌలు రైతులు రైతు సేవ కేంద్రాల్లో కౌలు రైతులుగా గుర్తింపు కార్డులనుపొందవచ్చన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 80 శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్ అందజేస్తున్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న అధునాతన పద్ధతులను కొత్త టెక్నాలజీలను ఉపయోగించుకొని వ్యవసాయ పద్ధతులను ఆధునీకరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి ఎంఏఓ వై నాగమణి నీలకంఠరావుపేట గ్రామ సర్పంచ్ ఆయుబ్‌ఖాన్ ఉప సర్పంచ్ మహమ్మద్ బాషా రైతు సేవ కేంద్రం విఏఏ హరిత మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలి



రాయచోటి, జూలై 01 ప్రభాతవార్త

జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం (financial inclusion) కోసం విస్తృత ప్రచారం చేయాలని జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన ఆర్థిక సమ్మిళితత్వం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం సాయంత్రం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రచార కార్యక్రమాలను ప్రతి గ్రామ పంచాయితీలో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలను ప్రజలందరికీ తెలియజేసేలా చర్యలు తీసుకొని ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మాధవన్‌ను కలిసిన ముక్కా రూపేష్ రెడ్డి

ఓబులవారిపల్లి జూన్ 1 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకున్న మాధవన్ ను విజయవాడలో ఆయన అధిక రూపంలో సోమవారం ఓబులవారిపల్లి మండలం. బిజెపి నాయకులు, మొక్క రూపేష్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు, సాయి లోకేష్ మరియు మండల నాయకులు జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఎవరు పోటీకి రాకుండా ఆయనకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా బిజెపి పార్టీలో క్రమశిక్షణకు మారుపేరుగా ఉండడంతో పాటు క్రమశిక్షణ కలిగిన పార్టీ కాబట్టి పార్టీలో నమ్ముకున్న వారికి అందరం వెక్కించడం ప్రతిభకు పట్టం కట్టించడం బిజెపి పార్టీకి దక్కిందని మా అధిష్ఠానం కూడా అన్ని విధాల పార్టీలో పనిచేసిన వారికి గుర్తింపు ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సేంద్రీయ మార్గం భవిష్యత్ సాగుకు మార్గదర్శకం



గాలివీడు, జులై 1(ప్రభాతవార్త):

సేంద్రీయ మార్గం రాబోయే భవిష్యత్ వివిధ రకాల సాగుకు మార్గదర్శకమని అన్నమయ్య జిల్లా డీపీఎం వెంకటమోహన్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని గోరాన్‌చెరువు పంచాయతీలో సేంద్రీయ ఎరువుల ద్వారా సాగు చేసిన వివిధ రకాల పంటలను పరిశీలించారు. అనంతరం గాలివీడు రైతు సేవా కేంద్రంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులను ఉపయోగించడం వలన దిగుబడి పెరగడమేకాకుండా నాణ్యమైన పంటలు పండుతాయని తెలిపారు. సేంద్రీయ ఎరువు ద్వారా సాగు చేసిన పంటలను కూరగాయలను తినడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రాబోయే కాలంలో ప్రతి ఒక్కరూ సేంద్రీయ ఎరువులను ఉపయోగించి వ్యవసాయ పంటలను సాగు చేయాలని తెలిపారు.

## కొలువుతీరిన పీర్లు

చిన్నమండెం జూలై 1 ప్రభాతవార్త:



జిల్లాలోనే అత్యంత ఘనంగా జరిగే మొహరం వేడుకలలో భాగంగా 5 వ రోజు మంగళవారం రాత్రి బారి హిమామ్, ఉసేన్ ఆలం, ఇమామ్ కాశీం పీర్లు ,గంధపు పీరు ను కొలువు తీర్చారు. ఈ సందర్భంగా పీర్ల మకాన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. 8 సంవత్సరాల లోపు పిల్లలకు ఆటీలు కట్టారు. అగ్నిగుండాలు ఏర్పాటు చేసారు. అలాగే సంతానం లేని వారు 6 వ రోజు బుధవారం ముడుపులు కట్టుకోవాలని తెలిపారు. అలా చేస్తే తప్పకుండా సంతానం కలుగుతుందని తెలిపారు. 5 ,6 వ తేదీలలో గంధపు పీరు బాసికం ,పీరు మెరవని అత్యంత ఘనంగా జరుపుతారు. ఈ వేడుకల్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చి వేలాదిగా హిందూ ముస్లిమ్ సోదరులు పాల్గొంటారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

పీలేరు జూలై 1 ప్రభాతవార్త :

జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాన్ని పీలేరులో ఘనంగా నిర్వహించారు. జాతీయ వైద్యుల దినోత్సవం 2025 ను "వైద్యులను ఎవరు స్వస్థపరుస్తారు" అనే నినాదంతో మంగళవారం పీలేరు పట్టణంలోని సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పీలేరు బ్రాంచ్ చైర్మన్, ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మమతలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మానవ శరీరం పంచేంద్రియాలుతో నిర్మితమైందని, అందులో ప్రధానంగా ప్రాణవాయువు ముఖ్యమని, అదేవిధంగా మానవ శరీరంలో రక్తం కూడా ప్రధానమని, అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరికీ ఆహారంతో పాటు వ్యాయామం కూడా చాలా అవసరమని, దీని ద్వారా ఆక్సిజన్ 0 అధిక మొత్తంలో శరీరానికి సరఫరా అవడంతోపాటు, రక్తంలోని హిమోగ్లోబిన్ శాతం కూడా పెరగడానికి దోహదపడుతుందన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగవేణి మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకుని హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకోవడంతో పాటు రక్తహీనత నివారణపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. శరీరంలో ఐరన్ ఫోలిక్ యాసిడ్, ఇతర సూక్ష్మ పోషకాల శాతం శరీరంలో తగ్గకుండా చూసుకోవాలని, మంచి పోషకాలు కలిగిన ఆకుకూరలు, పప్పు దినుసులు, మాంసము, చేపలు వంటివి పుష్కలంగా తినాలని సూచించారు. వీటి ద్వారా మహిళల్లో హిమోగ్లోబిన్ శాతం 11 శాతానికి మించి ఉండేటట్లు చూసుకోగలుగుతామని అన్నారు. అంతేకాకుండా పదిమందికి మనం రక్తదానం చేయడానికి అవకాశం కూడా ఉంటుందని తెలియజేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పీలేరు బ్రాంచ్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు స్థానిక ఏరియా హాస్పిటల్లో ఫోలిక్ యాసిడ్, ఐరన్ మాత్రలను సరఫరా చేస్తామని, వైద్యుల సలహా మేరకు తగిన మోతాదులో మూడు నెలల పాటు ఉపయోగించి రక్తహీనతను అధిగమించాలని అన్నారు. సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి బృహత్ కార్యక్రమాన్ని తమ కళాశాలలో ఏర్పాటు చేయడం, తమ విద్యార్థులకు రక్తహీనత గురించి అవగాహన కల్పించి, హిమోగ్లోబిన్ నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా డాక్టర్స్ డే సందర్భంగా కళాశాల యాజమాన్యం వైద్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, ఏరియా హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ మునాఫ్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీలేరు ఏఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ మమతా లక్ష్మి

# తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





బద్వేలు, జులై 1 , ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తొలి అడుగు కార్యక్రమాన్ని బద్వేల్ నియోజకవర్గం లో బుధవారం నుండి నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందనీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన మంచిని ప్రజలలోకి తీసుకెళ్లాలని, అలాగే ప్రభుత్వం రాబోయే రోజులలో చేపట్టబోయే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేలా ఈ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. కుటుంబ ప్రభుత్వ ఏడాది పాలన పై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేలా ఈ కార్యక్రమం ఉంటుందని ఎందుకు కార్యకర్తలు అంతా సిద్ధమవ్వాలని సూచించారు. ఈ మేరకు కార్యకర్తలు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలతో మరియు మండల, గ్రామ పార్టీ అధ్యక్షులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, మరియు కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, మండల పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వివరిద్దాం

పీలేరు జూలై 1 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈనెల రెండవ తేదీ నుండి నెలపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న యూనిట్, క్లస్టర్ భూత్ ఇన్చార్జిలు కె ఎస్ ఎస్ సభ్యులతో ఆయన కలికిరి మండలం తమ స్వగ్రామం నగిరిపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో దీపం పథకం కింద మూడు సిలిండర్లు, తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 రూపాయలు, వృద్ధులు వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించాలని ఆయన టిడిపి శ్రేణులను సూచించారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కిందరైతులకు 20 వేల రూపాయలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేస్తూ వారికి సంపన్నులు చేయడమే కూటమి పార్టీ లక్ష్యమని ఈ పథకాలన్నిటిని ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. డోర్ టు డోర్ కార్యక్రమానికి ..మై టిడిపి.. అనే యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆ యాప్ లో ఫోటోలు పొందుపరచాలని ఆ యాప్ ను ఉపయోగించే విధానాలను వివరించాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది సందర్భంగా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి కార్యక్రమాలు, విజయాలు చేపట్టబోయే ప్రక్రియ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజవర్గ ప్రజాప్రతినిధులు కూటమి శ్రేణులు కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

## డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం జోడో యాత్ర

వేంపల్లె: జూలై 01 (ప్రభాత వార్త):

చేయి చేయి కలుపు డ్రైవరన్న గెలుపు అంటూ డ్రైవర్ లందరూ ఏకతాటి పై ఉండాలంటూ సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అన్వర్ భాష పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జోడో యాత్ర లో భాగంగా మంగళవారం వేంపల్లె కు చేరుకుని వేంపల్లె డ్రైవర్ లతో మమేకమయ్యారు. డ్రైవర్ల సమస్యలపై వారితో చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ భూమి మీద డ్రైవర్ లు ఎన్నో రూపాలుగా ప్రజలకు, రాజకీయ నాయకులకు, అధికారులకు ఇలా ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ రంగం ద్వారా ఎన్నో సేవలందిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతో ఆదాయం తెచ్చే డ్రైవర్ లను ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. మాకంటూ ఒకరోజు"డ్రైవర్స్ డే" ని క్యాలెండర్ రూపంలో వచ్చే విధంగా అధికారికంగా ప్రకటించాలని అన్నారు. డ్రైవర్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాద వశాత్తు డ్రైవర్ యాక్సిడెంట్ లో మరణిస్తే వారి కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. డ్రైవర్ లకు సిటీకి దగ్గరలో కాలనీ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి డ్రైవర్ కు స్థలం తోపాటు ప్రభుత్వమే ఇళ్లు కట్టించాలని తెలిపారు. యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు ప్రభుత్వం 10, 000 రూపాయలు పింఛను ఇవ్వాలని కోరారు. డ్రైవర్లకు వారి కుటుంబాలకు ఉచితంగా ఎటువంటి వైద్యం అయిన అందించేందుకు వీలుగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ప్రమాద వశాత్తు డ్రైవర్ యాక్సిడెంట్ లో అంగవైకల్యం చెందితే ప్రభుత్వం వెంటనే పది లక్షల రూపాయలు పరిహారం అందజేయాలని సూచించారు. ఎద్దైనా ఆన్ లైన్ అప్లికేషన్ లలో వారి వారి వృత్తి ఎలా కనబరుస్తున్నారో, అలాగే మా డ్రైవర్ వృత్తి ని కూడా కనబరచేలా జీవో తీసుకురావాలని ప్రభుత్వానికి సూచించారు. అలాగే డ్రైవర్ల అనేక సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించే లా చర్యలు తీసుకోవాలని, అందుకోసమే ఈ జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ యాదవ్, రాఘవేంద్ర కిషోర్, నూర్ మహ్మద్, నరసింహ, బాబు రాజగోపాల్ రెడ్డి, రమణ, అంజి, నాగేంద్ర, ఓబులేసు, శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## లోకేష్‌కు సమస్యను విన్నవించిన బీరం జయరామి రెడ్డి

బద్వేల్ అర్బన్ ,జూలై 1, ప్రభాత వార్త



మంత్రి నారా లోకేష్ ను టీడీపీ బద్వేలు మాజీ మండల అధ్యక్షుడు బీరం జయరామి రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుట్టాయపల్లె పంచాయతీ అభివృధి పనులు, మరియు సగిలేరు పికప్ ఆనకట్ట వల్ల మునిగిన పంట భూములకు నష్టపరిహారం చెల్లించాల్సిన విషయాన్ని ఆయనకు తెలియజేశారు. . ఈ అంశంపై నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను అమలు చేయించి, బాధితులకు నష్టపరిహారం చెల్లించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## రాయితీపై జిప్సం, జింక్ సల్ఫేట్

దువ్వూరు, జూలై 01, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వరి సాగు చేసే రైతులకు రాయితీ పైన జిప్సం, జింక్ సల్ఫేట్ సరఫరా చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం నీలాపురం, దాసరిపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు గాను వరి సాగు చేసే రైతులకు 250క్వింటాళ్ల జీలుగాలు, 250క్వింటాళ్ల జనుము విత్తనాలు పంపిణీ చేశామన్నారు. కేసీ కాలువకు నీరు వచ్చే అవకాశం ఉన్నందున వరి పంట సాగు చేసే రైతులకు వీటిని అందజేశామన్నారు. అలాగే పప్పు దినుసులు, నూనె పంట సాగు చేసే రైతులకు 50శాతం సబ్సిడిపై జింక్ సల్ఫేట్, జిప్సం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలో 3వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని వీటికి తెగుళ్ల వచ్చే అవకాశం ఉందని, సస్య సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అన్నదాన సుఖీభవ పథకానికి ఎవరైనా రైతులకు ఈకేవైసీ పూర్తి కాకపోతే రైతు సేవా కేంద్రానికి వెళ్లి చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ అసిస్టెంట్ సమీరా, రైతులు పాల్గొన్నారు.



## మన ఆరోగ్యం మన చేతుల్లోనే



బద్వేలు, జూలై 1, ప్రభాతవార్త

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని తొట్టిగారి పల్లె వైద్య అధికారి వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని బయనపల్లెలో మంగళవారం డెంగ్యూ నివారణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో లార్వాపై ఇంటింటి సర్వే జరిగింది. మినరల్ నీళ్ల అయినను కాచి వడగట్టి త్రాగాలి. కూలర్లలో నీటిని రోజు మార్చాలి. పాత టైర్లు, టెంకాయ చిప్పలలో, రోలల్లో నీటిని నిల్వ ఉంచడం మంచిది కాదని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ, దోమలను నియంత్రిస్తే జ్వరాలను అరికట్టవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. అనంతరం పాఠశాలను దర్శించి, భోజనాలను పరిశీలించారు. వారికి శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తొట్టిగారిపల్లె హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, హెడ్మాస్టర్ రేచల్ రాణి, సూపర్వైజర్ వెంకటమ్మ, ఏఎన్ఎం గంగాదేవి, ఆశాలు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం





పులివెందుల,జూలై 1 , ప్రభాత వార్త:

పులివెందుల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాకరాపురం పరిధిలోని బాకరాపురం జయమ్మ కాలనీ లో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి శాంతి కుమార్ ఆధ్వర్యంలో దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి.ఈ సందర్భంగా వైద్యాధికారి శాంతి కుమార్ మాట్లాడతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వ్యాధి మొదలగునవి వస్తాయని దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. అనంతరం సబ్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాత్రి సమయంలో తప్పకుండా దోమతెరలు వాడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పనికిరాని ప్లాస్టిక్ సామాన్లు గాజు సీసాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రైడే పాటించాలని సిద్దయ్య అన్నారు . ఈ కార్యక్రములో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, సుజాత ఆశా కార్యకర్త సులోచన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోటపల్లిలో దళితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

వాల్మీపురం పోలీస్ స్టేషన్ వద్ద మాల మహానాడు ధర్నా



పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

పీలేరు జూలై 1 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం చింతపర్తి పంచాయతీ చెందిన కోటపల్లి కాపురం ఉండు దళిత కుటుంబానికి చెందిన చింతపర్తి వెంకటరమణ కుమారుడు గురునాథ్ గత నెల 27 వ తారీఖున కోటపల్లి సమీపంలోని మామిడి తోటలోకి గురునాథ్ ని తీసుకెళ్లి బోయపల్లి గ్రామానికి చెందిన భార్గవ్ అతని అనుచరులు గురునాథ్ ను కులం పేరుతో దూషించి సుమారు 15 మందితో గురునాథ్ పై దాడి చేయడం జరిగిందిని మాల మహానాడు అధికార ప్రతినిధి మల్లెల మోహన్, హనుమ జిల్లా అధ్యక్షుడు శివయ్య లు పేర్కొన్నారు. దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని మంగళవారం వాల్మీకిపురం పోలీస్ స్టేషన్ ఎదుట బాధ్యతని కుటుంబ సభ్యులతో కలిసి మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ దాడిలో గురునాథ్ ఎడమ చేయి మణికట్టు విరిగింది ఎడమ పక్క చెవి తెగి పోయింది ఒళ్లంతా రక్తగాయలు అయ్యాయి. దాడి చేసి నాలుగు రోజులు గడుస్తున్న వాల్మీకి వరం పోలీస్ అధికారులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. రాజకీయ నాయకులు అండదండలతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నీరుగార్చాలని ఉద్దేశంతో కలయాపున చేస్తున్నారు. దళితులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే వివిధ ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాలు కొనసాగిస్తామని మాల మహానాడు నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బాధ్యతని కుటుంబ సభ్యులతోపాటు మాల మహానాడు నాయకులు గుండా మనోహర్, వెంకటస్వామి, సుధా, నాగార్జున, ప్రశాంత్ పాల్గొన్నారు.

## చిన్నారులకు అతిథి భోజనం ఏర్పాటు

వేంపల్లి: జూలై 01 (ప్రభాత వార్త):

భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రం నందు డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ భాషా, డాక్టర్ షాహీన్ దివ్యాంగ చిన్నారులకు అతిథి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. పదవ తరగతిలో 6 మంది దివ్యాంగ చిన్నారులు ఆనందు, నిహారిక, రవళి, షాహిద్, చింటూ, అనూష ఉత్తీర్ణత సాధించినందుకు గాను వారికి పరీక్షలు రాసినటువంటి రాత సహాయకులు నూరుల్లా, ఆసియా, పూజిత, సన, తహిరాబాను, హజీబ్ ల కు ఎంఈఓ అభినందించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినటువంటి రాజ్ కుమార్ , గౌస్ బాషాను ఎంఈఓ అభినందించారు. భవిత దివ్యంగా చిన్నారులు అన్ని రంగాలలో చక్కగా రాణిస్తున్నారని తెలియజేశారు. ఎటువంటి సహాయం చేయడానికైనా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని డాక్టర్. ఎస్.ఎఫ్. భాషా అన్నారు.ఎంఈఓ 1 వెంకట్రామిరెడ్డి, ఎంఈఓ 2 స్టాలిన్ ఐజాక్, ఎంపీపీ ఎస్ మెయిన్ హెచ్ఎం ఆంజనేయులు, జడ్పీహెచ్ఎస్ ఉర్దూ హెచ్ఎం ప్రసాద్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ ఆనంద్, ఐఆర్టీలు యశోద, సుజాత, సిజివి సుజాత, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నరు.

